# విజయం


పేజీలు : 08

అక్షర సమరానికి నాంది..

ఖమ్మం | భద్రాద్రి | కొత్తగూడెం

బుధవారం /ఆగస్టు 02 / 2023

https://vijayamdaily.com

## ప్రభుత్వానిదే పూర్తి బాధ్యత

- తెలంగాణ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లనే ప్రాణనష్టం జరిగింది
- ప్రజలను కాపాడే విషయంలో నిర్లక్ష్యం వహించారు
- కాళ్లేశ్వరం, సీతారామ ప్రాజెక్టులు నిర్మాణం అశాస్త్రీయం
- అందువల్లనే గిరిజన,గూడేలు మునిగిపోయాయి
- చెక్ డ్యాముల నిర్మాణానికి శాస్త్రీయతే లేదు..టీఆర్ఎస్ నాయకులే ఇంజనీరింగులు
- మా గిరిజనులు కొట్టుకోతున్నారు హెలికాప్టర్ పంపించాలని ఎమ్మెల్యేలు మొత్తుకున్న పంపించలేదు
- ప్రభుత్వం మొద్దునిద్రను నటించింది
- ప్రభుత్వంపై మండిపడిన సీఎల్పీ నేత భట్టి విక్రమార్క
- గవర్నర్‌కు ప్రభుత్వంపై ఫిర్యాదు చేసిన సీఎల్పీ నేత



వివరాలు 02లో..

(హైదరాబాద్/ఖమ్మంప్రతినిధి-విజయం న్యూస్)

భారీ వర్షాలు వస్తున్నాయని వాతావరణ శాఖ ముందస్తుగానే చెప్పినప్పటికి కావాలనే నిర్లక్ష్యం చేస్తూ మొద్దునిద్రను నటించిన తెలంగాణ ప్రభుత్వ పెద్దలపై, ప్రభుత్వంపై చర్యలు తీసుకోవాలని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క గవర్నర్‌ను కోరారు. వర్షాల దాటికి పదుల సంఖ్యలో ప్రాణనష్టం జరిగిందని, ఆస్తి నష్టం, పంట నష్టం జరిగిందని, దీనంతటికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని కాంగ్రెస్ నేత భట్టి విక్రమార్క డిమాండ్ చేశారు. మంగళవారం రాష్ట్ర గవర్నర్ తమిళసైని రాజ్ భవన్‌లో సీఎల్పీ బృందంతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకత్వం కలిసి వినతి చేసింది.



వివరాలు 02లో..

# హామీలకే పరిమితం ఆచరణ శూన్యం

### మాట ఇవ్వడం... మర్చిపోవడం కేసీఆర్ కు కల్వకుంట్ల కుటుంబానికే సాధ్యం

### రాష్ట్ర ప్రభుత్వం ముంపుకి గురైన ప్రాంతాలను విస్మరించింది

### రానున్న ఎన్నికల్లో ప్రజలు సరైన గుణపాఠం చెబుతారు

### కొత్తగూడెం పర్యటనలో ప్రభుత్వంపై మండిపడిన పొంగులేటి శ్రీనివాస రెడ్డి

(కొత్తగూడెం-విజయం న్యూస్):

మాట ఇవ్వడం..మర్చిపోవడం కల్వకుంట్ల కుటుంబానికే సాధ్యమని, తప్పుడు హామీలతో జనాన్ని మెప్పించడం తప్ప ఏ పని కార్యచరణ దాల్చలేదని తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో ఛైర్మన్, ఎన్నికల కమిటీ సభ్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలంగాణ ప్రభుత్వం పై ఆగ్రహం వ్యక్తం చేశారు. కొత్తగూడెం పర్యటనలో భాగంగా క్యాంపు కార్యాలయ ప్రారంభోత్సవంలో ఆయన విలేఖరులతో మాట్లాడారు. తొలుత ప్రచార కమిటీ కో ఛైర్మన్‌గా నియమితులైన తరువాత తొలిసారిగా కొత్తగూడెం నియోజకవర్గానికి విచ్చేసిన సందర్భంగా పాతబస్తీ సెంటర్ నుంచి కొత్తగూడెం క్లబ్ వరకు

# కలెక్టర్ మా మంచి సార్..

### జమలాపురం హరిజన,గిరిజన రైతులకు న్యాయం చేసిన కలెక్టర్

### 130 మంది సభ్యులకు అసైన్మెంట్ పట్టాలిచ్చిన కలెక్టర్

### ధన్యవాదాలు తెలిపిన బాధిత రైతులు

వివరాలు 02లో..



ఖమ్మం, ఆగస్టు 1(విజయం న్యూస్):

ప్రభుత్వంలో పారదర్శకత, సామర్థ్యాన్ని పెంచడంతో పాటు, భూమి రిజిస్ట్రేషన్లు, మ్యూటేషన్లు, ఆస్తుల బదిలీలకు జవాబుదారితనం, సురక్షితమైన, ప్రజలకు ఇబ్బంది లేని సేవలు అందించడానికి ధరణి పోర్టల్ రాష్ట్రంలో ప్రవేశపెట్టినారు. ధరణి పోర్టల్‌లో ఖమ్మం జిల్లాలో భూ సంబంధిత విషయాల ప్రక్రియలో వేగవంతం, రైతుల భూ సమస్యలకు పరిష్కారం కలుగుతుంది. ధరణితో ఎన్నో సంవత్సరాలుగా అపరిష్కృతంగా వున్న భూ సమస్యలు పరిష్కరించబడుచున్నాయి. భూ రికార్డుల్లో పేర్లు నమోదు కాక, ఎన్నో సంవత్సరాలుగా ప్రభుత్వ ఫలాలు అందనటువంటి వారికి ధరణి పోర్టల్ రాకతో సమస్య పరిష్కారమై, ప్రభుత్వ ఫలాలు వారికి దక్కుతున్నాయి. ఎర్రుపాలెం మండలంలోని జమలాపురం గ్రామంలో 1974 సంవత్సరములో (130) సభ్యులతో హరిజన /లంబాడ ఫామింగ్ కో ఆపరేటీవ్ సొసైటి ఏర్పాటు చేసియున్నారు. సొసైటీ సభ్యులు సమిష్టి వ్యవసాయం చేసుకొనుటకు గాను 150 ఎకరాలు అసైన్‌మెంట్ పట్టాను అప్పటి మధిర తహశీల్దారు ఇచ్చియున్నారు. కమిటి అట్టి భూమిని సభ్యులు 0.20 గుంటల చొప్పున పంచుకొని వ్యవసాయం చేస్తున్నారు. లబ్ధిదారుల పేర్లు రెవెన్యూ రికార్డుల యందు నమోదు కాకపోవడం చేత ప్రభుత్వం నుండి వచ్చే రైతుబంధు, రైతుభీమా, ఋణమాఫీ తదితర ఫలాలు లబ్ధి పొందలేకపోయారు. ఇట్టి విషయము జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్ళారు.

# ప్రభుత్వానిదే పూర్తి బాధ్యత



**మొదటి పేజీ తరువాయి..**

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో సీఎల్పీ నేత భట్టి విక్రమార్క మాట్లాడుతూ రాష్ట్రంలో భారీ వర్షాల బీభత్సం వల్ల సృష్టించిన వరదలతో జరిగిన ప్రాణ నష్టం, పంట నష్టం, ఆస్తి నష్టం గురించి సమాచారం సేకరించి గవర్నర్ కి వివరించామన్నారు. ప్రకృతి వైపరీత్యాల జరిగిన విపత్తు నుంచి ప్రజలను కాపాడుకోవడానికి ముందు జాగ్రత్తలు తీసుకోవాల్సిన చర్యల్లో ప్రభుత్వం విఫలమైంది. ఈ వాస్తవ విషయాన్ని గవర్నర్ దృష్టికి తీసుకు వెళ్ళామని తెలిపారు. భారీగా వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారులు అప్రమత్తం చేసినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ యంత్రాంగాన్ని సమయాత్తం చేయకుండా సమీక్షలు నిర్వహించకుండా నిర్లిప్తంగా ఉన్నందునే ఇంత పెద్ద నష్టం జరిగిందని ఆరోపించారు. తొమ్మిదిన్నర సంవత్సరాలుగా బిఆర్ఎస్ ప్రభుత్వం మేజర్, మీడియం, మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టుల వార్షిక మెయింటెన్స్ కు నిధులు విడుదల చేయకుండా చేసిన నిర్లక్ష్య ఫలితంగానే వరదలు ముంచెత్తి ప్రజలు అల్లాడిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. కాళ్లేశ్వరం, సీతారామ ప్రాజెక్టులు నిర్మాణం అశాస్త్రీయంగా జరగడం వల్ల అనేక ప్రాంతాలు గిరిజన గూడేలు ముంపునకు గురయ్యాయని, మున్నేరు, కిన్నెరసాని నదులపై నిర్మించిన చెక్ డ్యాములు ఇంజనీరింగ్ అధికారులతో శాస్త్రీయంగా డిజైన్ చేసి నిర్మాణం చేసి ఉంటే నష్టం జరిగి ఉండేది కాదన్నారు. ప్రజల అవసరాల కోసం కాకుండా ముఖ్యమంత్రి కేసీఆర్ రాజకీయ అవసరాల కోసం అధికార యంత్రాంగాన్ని వాడటం వల్ల ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో సహాయక చర్యలు చేపట్టడంలో యంత్రాంగం వైఫల్యం చెందిందన్నారు. భద్రాచలం నుంచి ఆదిలాబాద్ వరకు ఏజెన్సీ గిరిజన గూడేలు, పరిసర ప్రాంతాలు గోదావరి వరదలతో నీట మునిగే ముప్పు పొంచి ఉందని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు సీతక్క, పోదెం వీరయ్య, దుద్దిల్ల శ్రీధర్ బాబులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసి రెస్క్యూ టీమ్లను పంపించాలని కోరగా పెడచెవిన పెట్టిన సీఎం కేసీఆర్, మహారాష్ట్రకు ప్రత్యేక విమానాలు పంపించి అక్కడి నాయకులను ప్రగతిభవన్ కు పిలిపించుకొని గులాబీ కండువాలు కప్పే దానిపై ఉన్న శ్రద్ధ వరద బాధితులను ఆదుకోవడంలో సీఎం కేసీఆర్ ప్రదర్శించలేదని దుయ్యబట్టారు. మహారాష్ట్రకు విమానాలు పంపించిన సీఎం కేసీఆర్ గోదావరి వరదలతో మునిగిపోయిన ఏజెన్సీ ఏరియాలో గిరిజన ప్రజలను ఆదుకోవడానికి హెలికాప్టర్లు పంపించ లేకపోయారా..? అని ప్రశ్నించారు. రాష్ట్రంలో వరదలతో ప్రజలు అల్లాడిపోతున్న బాధితులను ఏజెన్సీ ప్రాంతాలను సందర్శించకుండా సీఎం కేసీఆర్ మహారాష్ట్ర టూర్ కి వెళ్లి రాజకీయాలు చేయడం, ఆయన కొడుకు ప్రభుత్వాన్ని నడిపించడం, పురపాలక శాఖమంత్రి అయ్యి ఉండి కూడా హైదరాబాద్ నగరంలో వరదలు వస్తుంటే కనీసం వాటిని పట్టించుకోకుండా వదిలేశారని ఆరోపించారు. రాజకీయాల కోసం వెంపర్లాడుతున్న సీఎం కెసిఆర్ ప్రభుత్వాన్ని ఎంత త్వరగా దించితే ప్రజలకు అంత మంచిదని పిలుపునిచ్చారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం కాంగ్రెస్ పార్టీ విజయమని, ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని కోరినప్పుడు సీఎం కేసీఆర్ వ్యక్తిగతంగా దుర్భషలాడుతూ నీతిమాలిన, పనికిమాలిన, ఆలోచన లేని నాయకులంటూ తప్పు పట్టారని, ఇప్పుడు కాంగ్రెస్ నాయకులు అడిగిందే చేశారని అన్నారు. ఆర్టీసీ వారిని ప్రభుత్వ పరం చేయడంలో కూడా చిత్తశుద్ధి చూపించాలని సూచించారు. 2023 -24 లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తామని కాంగ్రెస్ ప్రకటించిందన్నారు. ఆ భయంతోనే కేసీఆర్ విలీన నిర్ణయం తీసుకున్నారని అన్నారు. ఆర్టీసీకి ఆస్తులు కూడా పెట్టింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, కాంగ్రెస్ ప్రభుత్వ హాయాంలో కూడపెట్టిన ఆర్టీసీ ఆస్తులను బిఆర్ఎస్ ప్రభుత్వం కొల్లగొట్టడానికి చూస్తే రోడ్లపైకి వస్తామని హెచ్చరించారు. ఆర్టీసీ ఆస్తుల సంరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ పోరాటం చేస్తుందన్నారు. ఆర్టీసీ ఆస్తులు రాష్ట్ర ప్రజల ఆస్తులని, కార్మికులు తమ ఆస్తుల పరిరక్షణ కోసం ప్రయత్నం చేయాలని సూచించారు. 1978 సంవత్సరంలో ఇందిరా కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన సమయంలో ఇంటికో దీపం- ఊరికో బస్సు నినాదంతో ఊరూరికి బస్సు వేయించిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు శ్రీదర్ బాబు, పొన్నల లక్ష్మయ్య,షబ్బర్ అలీ తదితరులు హాజరైయ్యారు.

# కలెక్టర్ మా మంచి సార్..

**మొదటి పేజీ తరువాయి..**

ఈ సమస్యను బల్క్ ఇష్యూగా గుర్తించి వెంటనే ప్రతిపాదనలు సమర్పించవలసినదిగా కలెక్టర్ ఆదేశించారు. 56 ఎకరాలకు గాను (123) మంది సొసైటీ సభ్యులకు అసైన్మెంట్ పట్టాలను మంజూరు చేయడం జరిగినది. లబ్ధిదారులకు ఈ-పాస్‌పుస్తకాలు వచ్చాయి. 50 సంవత్సరాల నుండి పెండింగ్ వున్న సమస్యకు ధరణి పోర్టల్‌తో పరిష్కారం లభించింది. రైతులు ఈ ధరణి ద్వారానే తమకు పట్టాలు వచ్చినట్లు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్, జమలాపురం గ్రామ రైతుల బల్క్ ఇష్యూను పరిష్కరించి, రైతులకు భూమిహక్కు పత్రాలను తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా జూన్ 10న సుపరిపాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా ప్రజాపరిషత్ చైర్మన్ లింగాల కమలరాజుతో కలిసి అందజేశారు. ధరణి పోర్టల్‌తో భూ సమస్యకు మార్గం సుగుమమయి, రైతులు రైతుబంధు, రైతుభీమా, సబ్సిడీ రుణాలు, పంట రుణాలు తదితర ప్రయోజనాలకు అర్హులు కావడంతో రైతులు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తూ, రైతులు, గ్రామ పంచాయతీ తరపున కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలిపారు.



# తల్లాడలో పర్యటించిన పొంగిలేటి

**తల్లాడ ఆగస్టు 01 (విజయం న్యూస్)**

ఖమ్మం జిల్లా తల్లాడలో మంగళవారం మాజీ ఎంపీ కాంగ్రెస్ నాయకులు పొంగిలేటి శ్రీనివాసరెడ్డి పర్యటించారు. తల్లాడ పంచాయతీ పరిధిలోని నారాయణపురం గ్రామంలో ఇటీవల అనారోగ్యానికి గురైన గొడుగునూరు లక్ష్మారెడ్డిని, రెడ్డెం వీర నరసింహారెడ్డిని పరామర్శించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రచార కమిటీ కో చైర్మన్గా ఎన్నికై తొలిసారి తల్లాడకు వచ్చిన పొంగిలేటి శ్రీనివాసరెడ్డిని మేజర్ పంచాయతీ సర్పంచ్ పొట్టేటి సంధ్యారాణి దంపతులు సన్మానించారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వంగవీటి సన్నాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కొండూరు సుధాకర్, డిసిసిబి మాజీ చైర్మన్ మువ్వ విజయబాబు, దగ్గుల తిరుపతిరెడ్డి, గోపిశెట్టి వెంకటేశ్వర్లు, ఎర్రి నరసింహారావు, నారపోగు వెంకటేశ్వర్లు, బ్రహ్మారెడ్డి, మాగంటి శీను, తుమ్మలపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# హామీలకే పరిమితం... ఆచరణ శూన్యం

**మొదటి పేజీ తరువాయి..**

పొంగులేటి అభిమానులు భారీ బైక్ ర్యాలీని నిర్వహించారు. జై కాంగ్రెస్ జై పొంగులేటి నినాదాలతో ఆ ప్రాంతమంతా హోరెత్తింది. ఈ సందర్భంగా కొత్తగూడెం క్లబ్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వివిధ పార్టీల నుంచి సుమారు వందకు పైగా కుటుంబాలను కాంగ్రెస్ పార్టీలోకి కండువా కప్పి ఆహ్వానించారు. అదేవిధంగా చుంచుపల్లి మండలం విద్యానగర్ లో ఏర్పాటు చేసిన పొంగులేటి శీనన్న క్యాంపు కార్యాలయాన్ని భద్రాద్రి కొత్తగూడెం డీసీసీ అధ్యక్షులు, భద్రాచలం ఎమ్మెల్యే పోదెం వీరయ్యతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పొంగులేటి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముంపుకి గురైన ప్రాంతాలను విస్మరించిందని, గడిచిన కొన్ని రోజుల క్రితం కురిసిన భారీ వర్షాలకు రాష్ట్రంలోని అనేక ప్రాంతాలు ముంపుకి గురై వేలాది కుటుంబాలు రోడ్డున పడ్డాయని రాష్ట్ర ప్రభుత్వం వారి పట్ల నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని విమర్శించారు. గోదావరి, కృష్ణ పరివాహక ప్రాంతాలలో వరద ఉధృతికి అనేక ప్రాంతాలు ముంపుకి గురయ్యాయన్నారు. తెలంగాణ ఏర్పడితే ముంపుకి గురయ్యే ప్రాంతాలన్నిటికి శాశ్వత పరిష్కారం దొరుకుతుందని ఎదురు చూసిన ప్రజలకు నిరాశ ఎదురయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత సంవత్సరం గోదావరి వరదల నేపథ్యంలో భద్రాచలంలో పర్యటించిన ముఖ్యమంత్రి గోదావరికి రెండు పక్కల ఉన్న కరకట్టలను ఎత్తును పెంచి వచ్చే ఏడాది కల్లా శాశ్వత పరిష్కారం చేపడతామని వెయ్యి కోట్లు ప్రకటించి సంవత్సరం దాటినప్పటికి ఆర్థికపరమైన జీవోలు గానీ ఎస్టిమేషన్లు గానీ టెండర్ల పిలుపులు గానీ ఎటువంటివి జరగలేదని చివరికి ఒక గంప మట్టి కూడా పోయలేదని ధ్వజమెత్తారు. నివాసయోగ్యమైన ప్రాంతాల్లో నివసిస్తున్న



ప్రజలను ఖాళీ చేయించి పక్కా ఇల్లు ఇస్తామని మాట ఇచ్చి ఇంత వరకు ఒక ఇల్లు ఇచ్చిన దాఖలాలు లేవని అన్నారు. గోదావరి పరివాహక ప్రాంత ప్రజలు ఏ క్షణాన వరదలు వస్తాయో అని గుండె చేత పట్టుకొని బతుకుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. భద్రాచల రామాలయం అభివృద్ధికి 100 కోట్లు, గోదావరి పరివాహక ప్రాంతాలు ముంపుకు గురవకుండా 1000 కోట్లు, ఖమ్మంలో తీగల వంతెన కడతామని 220 కోట్లు ప్రకటించారే తప్ప ఒక్క రూపాయి నిధులను విడుదల చేసింది లేదన్నారు. ఇప్పుడు ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఖమ్మం పాలేరు మధ్యలో ఉన్న మున్నేరు మీద రిటర్నింగ్ వాల్స్ కోసం 150 కోట్లుతో నిర్మిస్తామని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. సొంత రాష్ట్రం లో ఉన్న సమస్యలు తీర్చకుండా పక్క రాష్ట్రాలపై దృష్టి పెట్టడం ఏంటని ప్రశ్నించారు. పోరాడి తెచ్చుకున్న తెలంగాణలో ఎక్కడ వేసిన గొంగలి అక్కడే ఉందని రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టడం ఖాయమన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ సమస్యలన్నింటికీ శాశ్వత పరిష్కారం చూపెడతామన్నారు. ఈ కార్యక్రమాల్లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిషత్ ఛైర్మన్ కోరం కనకయ్య, మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, జారె ఆదినారాయణ, బొర్రా రాజశేఖర్, మువ్వా విజయబాబు, తుళ్లూరి బ్రహ్మయ్య, బాణోతు విజయబాయి, యడవల్లి కృష్ణ, నాగ సీతారాములు, పూకంటి గోపాలరావు, ఆళ్ల మురళి, తూము చౌదరి, నాగేంద్ర త్రివేది, మల్లిఖార్జున్, కాంగ్రెస్ శ్రేణులు, పొంగులేటి అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




# నువ్వా..నేనా..?

- కొత్తగూడెం ఎమ్మెల్యే ఎవరు..?
- అసెంబ్లీకి పోయేదేవ్వరు..? చర్చకు హాజరైయ్యేదేవ్వరు..?
- కోర్టుల్లో వనమాకు చుక్కెదురు.. జలగంకు అనుకూల తీర్పు
- హైకోర్టు తీర్పు పత్రంతో అసెంబ్లీకి జలగం..?
- అపాయింట్ మెంట్ దొరకడం కష్టమేనా..?
- రేపటి నుంచి అసెంబ్లీ ప్రారంభం
- ఉత్కంఠగా ఎదురుచూస్తున్న కొత్తగూడెం జనం

(ఖమ్మంప్రతినిధి/కొత్తగూడెం-విజయం న్యూస్)

రేపు పొద్దుగలే అసెంబ్లీ సమావేశాలు.. రాష్ట్రంలో ఉన్న ఎమ్మెల్యేలందరు అసెంబ్లీకి వెళ్తారు.. కానీ ఆ ఒక్క ఎమ్మెల్యే తప్పా.. కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు రేపు అసెంబ్లీకి వెళ్తారా..? లేదంటే జలగం వెంకట్రావ్ అసెంబ్లీకి వెళ్తారా..? ఇప్పటి వరకు అసెంబ్లీకి వెళ్లిన వనమా వెంకటేశ్వరరావుకు హైకోర్టు షాక్ ఇచ్చింది.. నువ్వు కాదు ఎమ్మెల్యే నీ ప్రత్యర్థి.. ఇక సెలవు వనమా అంటూ హైకోర్టు సంచలన ప్రకటన చేయగా, ఆ తరువాత హైకోర్టు మెట్లు ఎక్కినప్పటికి వనమాకు చుక్కెదేరైంది.. దీంతో జలగం వెంకట్రావ్ ఎమ్మెల్యే..ఇక ఆయనకే పగ్గాలు వస్తున్నాయని అందరు ఊహించారు.. కానీ దేవుడు వరమిచ్చిన పూజారి వరమివ్వడం లేదన్నట్లుగా జలగం వెంకట్రావ్ హైకోర్టు అర్డర్ కాఫీతో అసెంబ్లీ సెక్రేటరీని కలిసిన ప్రయోజనం లేకుండా పోయింది.. అసెంబ్లీ స్పీకర్ అపాయింట్ మెంట్ అడిగిన ఫలితం దక్కలేదు.. దీంతో జలగం రేపు అసెంబ్లీకి వెళ్తారనే నమ్మకం లేదు..? అసెంబ్లీ నుంచి ఎలాంటి ప్రకటన లేదు..? దీంతో అసలు కొత్తగూడెం ఎమ్మెల్యే ఎవరు..? అసెంబ్లీకి వెళ్లేదేవ్వరు..? చర్చలో పాల్గొనేదేవ్వరు..? కొత్తగూడెం నియోజకవర్గం తాజా పరిస్థితులపై 'విజయం' పత్రిక అందించే ఇంట్రెస్టింగ్ కథనం మీకోసం..

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం..పారిశ్రామిక కేంద్రానికి నిలువుటద్దం.. సింగరేణి కార్మిక శక్తికి అడ్డా.. అన్ని వనరులకు కేంద్రం.. అత్యధిక జనాభ కల్గిన జిల్లా..ఏజెన్సీ ప్రాంతానికి ప్రాంతీయరేఖ.. అలాంటి కొత్తగూడెం జిల్లా కేంద్రం నేడు రాజకీయంగా హాట్ టాఫిక్ గా మారింది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పది అసెంబ్లీ స్థానాలకు గాను మూడు జనరల్ స్థానాలు ఉండగా, భద్రాద్రికొత్తగూడెంజిల్లాలో ఒక్కే ఒక్క జనరల్ సీటు కొత్తగూడెం నియోజకవర్గం. ఈ నియోజకవర్గం రాజకీయంగా నేడు రాష్ట్రంలోనే హాట్ టాపిక్ గా మారింది.. రాజకీయ ఆధిపత్యానికి ప్రస్తుతం కేరాఫ్ అడ్రస్ గా మారింది. ఒక వైపు ఎన్నికలు సమయం దూసుకోస్తుండగా, మరో వైపు ఎమ్మెల్యే ఎవరనేది అర్థం కాని పరిస్థితి ఏర్పడింది. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో కొత్తగూడెం నుండి కాంగ్రెస్ తరుపున వనమా వెంకటేశ్వరరావు పోటీ చేయగా, టీఆర్ఎస్ అభ్యర్థిగాఅప్పటికే ఎమ్మెల్యేగా ఉన్న జలగం వెంకట్రావ్ పోటీ చేశారు. దీంతో హెూరాహెూరీగా జరిగిన ఎన్నికల్లో వనమా వెంకటేశ్వరరావుకు 81,118 ఓట్లు రాగా అధికార పార్టీ టిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసిన జలగం వెంకటరావుకు 76,979 ఓట్లు వచ్చాయి. దీంతో 4,139 ఓట్ల మెజార్టీతో వనమా వెంకటేశ్వరరావు గెలుపొందినట్లు ఎన్నికల సంఘం ప్రకటించింది. ఈ నేపథ్యంలో జలగం వెంకటరావు 2019 జనవరిలో హైకోర్టును ఆశ్రయించారు. ఎన్నికల అఫిడవిట్లో ఎమ్మెల్యే వనమా తన పూర్తి వివరాలు వెల్లడించలేదని తన ఎకరం 33 కుంటలకు గత ఎనిమిది సంవత్సరాలుగా 69,350రూపాయల రైతుబంధు నిధులు తీసుకున్నట్లు సంబంధించి వివరాలు, ఆయన భార్య పద్మావతి పేరు మీద పాల్వంచలో 8ఎకరాలు ఉన్న వివరాలు, వనమా కుమారులు చీరాల, ఏలూరులో రెండు ఇంజనీరింగ్ కాలేజీలు క్రిస్టియన్ మైనారిటీ సొసైటీ కింద రిజిస్టరై ఉండగా వాటన్నింటినీ దాచి పెట్టి హిందూ అవిభాజ కుటుంబంలో చూపించారు. ఈ విషయం మీద మాజీ ఎమ్మెల్యే జలగం వెంకటరావు హైకోర్టులో 2019 జనవరి వేసిన పిటిషన్ ను హైకోర్టు తీసుకుంది.. విచారణ చేపట్టింది. ఆ తరువాత

## అసెంబ్లీ చుట్టు జలగం ప్రదక్షణలు

హైకోర్టు తీర్పు అనంతరం జలగం వెంకట్రావ్ హైకోర్టు తీర్పు కాఫీతో అసెంబ్లీ స్పీకర్ ను, అసెంబ్లీ సెక్రటరీని కలిసేందుకు ప్రయత్నం చేశారు. అసెంబ్లీ స్పీకర్ అందుబాటులో లేకపోవడంతో పాటు అపాయింట్ మెంట్ కూడా ఇవ్వలేదని తెలిసింది. దీంతో అసెంబ్లీ సెక్రటరీని కలిసి జలగం వెంకట్రావ్ తనకు అనుకూలంగా వచ్చిన హైకోర్టు తీర్పు కాఫీని సెక్రెటరీకి ఇచ్చారు. తనను ఎమ్మెల్యేగా ప్రమాణస్వీకారం చేయించేందుకు ఏర్పాట్లు చేయాలని కోరారు. అనంతరం సీఎం కేసీఆర్ ను, మంత్రి కేటీఆర్ ను కలిసేందుకు అపాయింట్ మెంట్ అడిగిన ఇవ్వలేదని తెలిసింది. దీంతో జలగం వెంకట్రావ్ తీర్పు వచ్చిన నాటి నుంచి అసెంబ్లీ చుట్టు ప్రదక్షణలు చేస్తున్నట్లుగా తెలుస్తోంది. అయినప్పటికి ఫలితం లేకుండాపోయింది..

### అసెంబ్లీకి పోయేదేవ్వరు..?

ఈనెల 3 నుంచి అసెంబ్లీ ప్రారంభం కానుంది. ఇప్పటి వరకు కొత్తగూడెం ఎమ్మెల్యేగా వనమా వెంకటేశ్వరరావు అసెంబ్లీకి హాజరైయ్యారు. అయితే హైకోర్టు వనమా వెంకటేశ్వరరావుపై అనర్హత వేటు వేయడంతో ఆయన ఎమ్మెల్యేగా అసెంబ్లీకి వెళ్తారా..? లేదా..? అనేది అర్థం కావడం లేదు. ఇప్పటి వరకు అసెంబ్లీ నుంచి కూడా ఎలాంటి ఆదేశా రాలేదు. ఇక పోతే జలగం వెంకట్రావ్ రేపు జరగబోయే అసెంబ్లీకి కొత్తగూడెం ఎమ్మెల్యేగా వెళ్తారా..? అని అనుకుంటే ఆయనకు ఇప్పటి వరకు అసెంబ్లీ స్పీకర్ నుంచి, సెక్రెటరీ నుంచి ఎలాంటి ఆదేశాలు రాలేదు..దీంతో రేపటి నుంచి జరగబోయే అసెంబ్లీ సమావేశాలకు కొత్తగూడెం ఎమ్మెల్యేగా హాజరైయ్యేదేవ్వరనే విషయంపై సర్వత్ర ఉత్కంఠ నెలకొంది.. రాష్ట్ర వ్యాప్తంగా ఈ అంశంపై సర్వత్ర చర్చ జరుగుతోంది..

కోర్టు తీర్పుతో మాజీగా మారిన వనమా వెంకటేశ్వర రావు అసెంబ్లీ సమావేశాలకు హాజరయ్యే పరిస్థితి లేదని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అదే సమయంలో సమావేశాలకు హాజరవ్వాలంటే జలగం వెంకట్రావు ఎమ్మెల్యేగా ప్రమాణం చేయాల్సి ఉంటుందని వివరించారు. జలగంతో ప్రమాణ స్వీకారం చేయించాలని స్పీకర్ నిర్ణయం తీసుకుంటే ఎమ్మెల్యేగా ఆయన అసెంబ్లీ సమావేశాలకు హాజరు కావొచ్చు. ఈ విషయంపై తన నిర్ణయాన్ని స్పీకర్ పెండింగ్ లో పెడితే మాత్రం ఈసారి అసెంబ్లీ సమావేశాలకు హాజరయ్యే అవకాశం ఇద్దరిలో ఎవరికీ ఉండదని విశ్లేషకులు చెబుతున్నారు. అయితే కోర్ట్ తీర్పును స్పీకర్ హెూల్డింగ్ లో పెట్ట అవకాశం ఉందా.?? అంటే లేదనే అంటున్నారు న్యాయనిపుణులు. ఒక వేళ స్పీకర్ కావాలని కోర్ట్ తీర్పు ప్రకారం జలగం ను ప్రమాణ స్వీకారం చేయించకుండా ఉంటె అది కోర్ట్ ధిక్కరణ కిందకు వస్తుంది. అందువల్ల ఈ కేసులో ఏమి జరుగుతుందో అనే ఆసక్తి నెలకొన్నది మొత్తానికి కొత్తగూడెం అసెంబ్లీ ఎమ్మెల్యేగా ఎవరవుతారు..? అసెంబ్లీలోకి అడుగుపెట్టేదేవ్వరో వేచి చూడాల్సిందే..?

## వనమాకు షాక్ ఇచ్చిన హైకోర్టు

ఎమ్మెల్యేగా గెలిచిన వనమా వెంకటేశ్వరరావుపై జలగం వెంకట్రావ్ వేసిన ఫిటిషన్ ను నాలుగున్నరేళ్ల తరువాత తీర్పు చెప్పింది హైకోర్టు. నాలుగున్నరేళ్ల పాటు అన్ని రకాలుగా విచారణ చేసిన హైకోర్టు సంచలన తీర్పునిచ్చింది.. వనమా వెంకటేశ్వరరావు ఎమ్మెల్యేగా అనర్హుడని, అతన్ని తొలగిస్తూ ఆయన ప్రత్యర్థి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి జలగం వెంకట్రావ్ ఎమ్మెల్యేగా నిర్ధారిస్తూ హైకోర్టు తీర్పునిచ్చింది. అంతే కాకుండా రూ5లక్షల జరిమాన విధిస్తూ, ఐదేళ్లుగా జలగం వెంకట్రావ్ ఎమ్మెల్యే అంటూ ప్రకటన చేసి వనమాకు దిమ్మతిరిగే షాక్ నిచ్చింది.. ఆయనకే కాదు ఈ తీర్పు రాష్ట్ర వ్యాప్తంగా ప్రజాప్రతినిధులతో పాటు రాజకీయ నాయకులందరికి దిమ్మతిరిగే షాక్ అని చెప్పాలి.. అలాంటి తీర్పుతో బీఆర్ఎస్ ఒక్కసారిగా కంగుతిన్నది. దీంతో వనమా వెంకటేశ్వరరావు తిరిగి మరోసారి హైకోర్టును ఆశ్రయించాడు. పై కోర్టుకు కేసును వేసేందుకు సమయం ఇవ్వాలని అఫిల్ చేయగా, దానిని కూడా హైకోర్టు తిరస్కరించింది. దీంతో వనమా వెంకటేశ్వరరావు చేసేది లేక సుప్రీం కోర్టును ఆశ్రయించాల్సి వచ్చింది.

# పోడు సమస్యకు శాశ్వత పరిష్కారం తథ్యం

- అటవీ భూముల ఆక్రమణకు పాల్పడితే చర్యలు తప్పవు
- అడవిపై ఆధారపడి జీవిస్తున్నవారి కోసమే ఆర్వోఎఫార్ చట్ట
- మొదటి విడతలో 5644 మందికి, రెండోవిడతలో 6500మందికి పట్టాలు పంపిణి చేశాం
- సమీక్ష సమావేశంలో స్పష్టం చేసిన జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్




**ఖమ్మం, ఆగస్టు 1(విజయం న్యూస్):**
అటవీ భూముల ఆక్రమణకు పాల్పడితే కఠినచర్యలు వుంటాయని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. మంగళవారం కలెక్టర్, ఐడిఓసిలోని సమావేశ మందిరంలో అధికారులతో అటవీ రక్షణ, అటవీ రెవిన్యూ సమస్యలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అడవిపై ఆధారపడి, దానిపై జీవనం సాగిస్తున్న వారికి హక్కులు కల్పించడానికి ఆర్వోఎఫార్ చట్టం రూపొందించారని అన్నారు. ఈ చట్టం క్రింద మొదటి విడతలో 5644 మందికి పట్టాలు ఇవ్వగా, రెండో విడతలో 6500 మందికి పట్టాలు ఇచ్చామన్నారు. పోడు సమస్యకు శాశ్వత పరిష్కారం, ఇకపై ఒక ఇంచు అటవీ భూమి ఆక్రమణకు గురికాకుండా చూడడానికి ప్రభుత్వం ఈ చట్టం తెచ్చిందన్నారు. ఈ చట్టంపై ఇప్పటికే అన్ని పార్టీల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేసి, వారినుండి అటవీ రక్షణ కు హామీపై తీర్మానం తీసుకున్నట్లు, పీసా గ్రామసభలు నిర్వహించి అటవీ రక్షణ హామీపై తీర్మానం తీసుకున్నట్లు, అటవీ రక్షణపై సంబంధిత సర్పంచ్ ను బాధ్యునిగా చేసినట్లు ఆయన అన్నారు. ఒక్క చెట్టు నరకివేతకు గురికాకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. అర్హులందరికీ పోడు పట్టాలు ఇచ్చి, హక్కులు కల్పించినట్లు, కొత్త పోడు ఇకపై ఉండదని ఆయన స్పష్టం చేశారు. ఇతర రాష్ట్రాలు, ప్రాంతాల వారిని మభ్యపెట్టి, అమాయకుల నుండి డబ్బులు తీసుకొని, పోడుకు ప్రోత్సహిస్తున్నట్లు, వారిని మోసం చేస్తున్నట్లు, ఇటువంటి వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని, ఎస్సి ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదుచేస్తామని, వీరిపట్ల జాగ్రత్తగా ఉండాలని, వీరి మాయలో పడవద్దని కలెక్టర్ అన్నారు. అడవులను కాపాడే బాధ్యత మనందరిపై ఉందని, ఎవరు అడవుల జోలికి. వెళ్లవద్దని ఆయన తెలిపారు. ఇప్పటికే పట్టాలు పొందిన వారు,అదనంగా పోడుకు పాల్పడితే, వారికి ఉన్న పట్టాలను రద్దు చేయడం, కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. పోడు పట్టాలు ఉన్న వారికి సాధారణ పట్టాలు ఉన్న రైతులు పొందే రైతుబంధు, రైతుభీమా తదితర అన్ని పథకాలు పొందుతారని ఆయన తెలిపారు. హరితహారం క్రింద జిల్లాలో 1.30 కోట్ల మొక్కలు నాటినట్లు, వీటిని కాపాడుకోవా లన్నారు. అవెన్యూ ప్లాంటేషన్ క్రింద మొక్కలు నాటినట్లు, కొన్ని చోట్ల రైతులు నీడ వస్తుం దని, ఇండ్ల ముందు కొన్నిచోట్ల మొక్కలను పీకేయడం, కాల్చడం, నరకడం చేస్తున్నారని, అనుమతి లేకుండా ఇలా చేస్తే, వాల్టా చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. ముఖ్యమంత్రి గిరివికాసం క్రింద రూ. 8.66 కోట్లతో బోర్లు, విద్యుత్, మోటార్లు అందజేసి నట్లు ఆయన తెలిపారు. ఆర్వోఎఫార్ క్రింద ఆర్వోఎఫార్ చివరి పాయింట్ వరకు త్రీ ఫెస్ లేనిచోట ఇచ్చుటకు చర్యలు చేపడుతున్నట్లు, సాగుకు అవసరమయ్యే అన్ని సౌకర్యాల కల్పన చేయనున్నట్లు ఆయన అన్నారు. ఆర్వోఎఫార్ క్రింద ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహిస్తామని కలెక్టర్ అన్నారు. పంట అయ్యాక పాత పంటను కాల్చడం చేస్తున్నా రని, దీంతో వాతావరణ కాలుష్యం తోపాటు, భూసారం దెబ్బతింటుందని, ఈ దిశగా వ్యవసాయ విస్తరణ అధికారులు రైతులకు అవగాహన కల్పించాలన్నారు. సమావేశంలో పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ, చాలా సంవ త్సరాలుగా పెండింగ్ ఉన్న పోడు సమస్య పరిష్కారం అయినట్లు తెలిపారు. ఆర్వోఎఫార్ ప్రక్రియ పూర్తి అయ్యాక, మధ్యవర్తులు అమా యకులను మోసం చేస్తున్నారని, కొత్తగూడెం, ఇతర ప్రాంతాల గుత్తికోయలకు ప్రలోభపెట్టి డబ్బులు వసూలుచేసి, పోడుకు చూస్తున్నారని అన్నారు. అటవీ అధికారులపై దాడులు చేస్తు న్నారని, అక్రమ కార్యకలాపాలు సాగిస్తున్నా రని, ఇటువంటి వారిపై ఉక్కుపా దం మోపా లని అధికారులకు నిర్దేశించినట్లు, ఇప్పటికే 12 కేసులు పలుచోట్ల నమోదు చేసినట్లు తెలిపారు. సంబంధం లేనివారికి ఆశలు కల్పి ంచి మోసం చేస్తున్నారని, ప్రజలు మోసపో కుండా, అధికారుల సూచనలు పాటిం చాలని ఆయన తెలిపారు. అటవీ అధికారులు క్షేత్ర స్థాయిలో వున్నప్పుడు వారిపై దాడులు చేయ డం, వారి విధులకు అంతరాయం కలిగించ డం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటా మని ఆయన అన్నారు. ప్రభుత్వ ఉత్తర్వుల అమలు లో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాల న్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అభిలాష అభినవ్, మధుసూదన్ నాయక్, శిక్ష ణ సహాయ కలెక్టర్ రాధిక గుప్తా, జిల్లా అట వీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్, ఏడి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాసులు, మిషన్ భ గీరథ ఇఇలు పుష్పలత, వాణిశ్రీ పాల్గొన్నారు.

# 9న హీరో మహేష్ జన్మదిన వేడుకలు

**నేటి నుండి వారం రోజులపాటు సేవా కార్యక్రమాలు**

**విలేకరుల సమావేశంలో సూపర్ స్టార్ కృష్ణ మహేష్ సేన జిల్లా గౌరవ అధ్యక్షులు తోట రంగారావు**




**ఖమ్మం, ఆగస్టు 1(విజయం న్యూస్):**
ఈనెల 9న సూపర్ స్టార్ కృష్ణ మహేష్ సేన ఆధ్వర్యంలో హీరో మహేష్ బాబు జన్మదినాన్ని పురస్కరించుకొని వారం రోజుల పాటు సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహి స్తున్నామని సూపర్ స్టార్ కృష్ణ మహేష్ సేన జిల్లా గౌరవాధ్యక్షులు తోట రంగారావు అన్నా రు. మంగళవారం ఖమ్మం ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తోట రంగా రావు మాట్లాడుతూ.. గత 40 సం.లుగా సూపర్ స్టార్ కృష్ణ మహేష్ సేన ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. అందులో భాగంగానే ఆగస్టు 9న హీరో మహేష్ బాబు పుట్టినరోజు సందర్భంగా నేటి నుండి వారం రోజులపాటు పలు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తు న్నామన్నారు. ఆగస్టు 5న బుర్రిపాలెంలో జరుగు సూపర్ స్టార్ కృష్ణ కాంస్య విగ్రహ ఏర్పాటు కార్యక్రమానికి తమతో పాటు జిల్లా నుండి అభిమానులు పాల్గొనాలని కోరారు. ఆగస్టు 8న ఖమ్మం వర్తక సంఘ భవనంలో పేద మహిళలకు చీరల పంపిణీ, మొక్కలు నాటడం, అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నా మన్నారు. ఆగస్టు 9న మహేష్ బాబు జన్మ దినాన్ని పురస్కరించుకొని కేక్ కటింగ్ తో పాటు రక్తదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నా మని అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. మహేష్ జన్మదినాన్ని పురస్కరించుకుని అభిమానులకు ఉచిత ప్రమాద భీమా సౌకర్యాన్ని కల్పిస్తు న్నామని, సద్వినియోగం చేసుకోవాలని కోరా రు. విలేకరుల సమావేశంలో ఖమ్మం నగర అధ్యక్షులు మునగాల బాలు, గౌరవ అధ్యక్షుడు నాగార్జునపు బ్రహ్మం, ఎన్ వెంకన్న, సట్టు సత్యనారాయణ, పెరుమాళ్ళపల్లి వీరబాబు, ఊటుకూరి వెంకటేశ్వరావు, కందుకూరి అశోక్, పులిపాటి సంపత్, బుర్రి మోహన్ రావు, నల్లబల్లి గౌతమ్, మర్రి శివ పాల్గొన్నారు.



# పల్లె ప్రజలకు అండగా నిలుస్తున్న డా. బండి పార్థసారధి రెడ్డి

**అంగన్ వాడీ చిన్నారులకు పరికరాలు అందజేసిన సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర**

**(సత్తుపల్లి-విజయంన్యూస్)**
సత్తుపల్లి మండలం రుద్రాక్షపల్లి గ్రామంలో ఖమ్మం రాజ్యసభ సభ్యులు హెటేరో సీఎండీ డాక్టర్ బండి పార్థసారధి రెడ్డి సౌజన్యంతో ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఏడు అంగనవాడి సెంటర్లకు,విద్యార్థులు కావాల్సిన పరికరాలు, పశువైద్యశాలలోని ఫ్రిజ్ అందించడం జరిగినది..ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు మాజీ ఎంపీటీసీ దాసరి శ్రీధర్ రెడ్డి, బీఆర్ఎస్ జోనల్ కమిటీ రైతు సమన్వయ అధ్యక్షులు ప్రసాద్ రెడ్డి, గ్రామ సర్పంచ్ చిలకమ్మ, ఎంపిపి దొడ్డ హైమవతి శంకర రావు, శీలపురెడ్డి హరికృష్ణ రెడ్డి, విద్య కమిటీ చైర్మన్ అలీ,నాయకులు బద్రి, నడ్డి శ్రీను,దామోదర్, గోగులమూడి బాలాజీ రెడ్డి, కొండపల్లి రమేష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు..





# సీఐకు బీపీ నాయక్ శుభాకాంక్షలు

**తల్లాడ ఆగస్టు 01 (విజయం న్యూస్)**
మధిర సిఐగా బాధ్యతలు స్వీకరించిన వసంత్ కుమార్ ను బిజెపి నేత రాష్ట్ర ఐటీ సెల్ కన్వీనర్ బీపీ నాయక్ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. శాలువాతో సత్కరించి అభినందనలు తెలుపుతూ ఘన స్వాగతం పలికారు.

# కేసీఆర్‌వి పిట్టల దొర కథలు

## తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో ఛైర్మన్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి



(ఇల్లందు-విజయం న్యూస్)

వరదలతో ప్రజలు రోడ్లమీద ఉంటే, పక్క రాష్ట్రంలో కేసీఆర్ రాజకీయం చేస్తున్నాడని, తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజలకు పిట్టలదొరల కథలు చెబుతున్నాడని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం ఇల్లందు జడ్పీ ఛైర్మన్ కోరం కనకయ్య క్యాంపు కార్యాలయం నందు కాంగ్రెస్ పార్టీలో చేరికల సభలో తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో ఛైర్మన్ పొంగులేటి శ్రీనివాస రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ పది రోజుల క్రితం కురిసిన వర్షానికి రాష్ట్రంలోని ప్రజలు రోడ్డు మీద పడి ఉంటే కేసీఆర్ పక్క రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ మీటింగ్ లు పెడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని గాలికి వదిలేసాడన్నారు. తెలంగాణ రాష్ట్రం వస్తే దళితున్ని ముఖ్యమంత్రి చేస్తానని, దళితులకు మూడెకరాల భూమి ఇస్తానని, లక్ష రుణమాఫీ చేస్తానని తుపాకి రాముని మాటలు చెప్పి రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశాడని విమర్శించారు. ఆనాడు కేంద్రంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రాన్ని ఇస్తే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోని 25 ఎంపీ స్థానాలు ఓడిపోతామని తెలిసి తెలంగాణ ప్రజల మనోభావాల కోసం తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం కోసం సోనియాగాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిందన్నారు. ఈ తెలంగాణ రాష్ట్రం నేడు కుటుంబ పాలనతో దివాలా తీసే స్థితికి వచ్చిందన్నారు. రాములోరి కల్యాణానికి భద్రాచలం వచ్చిన కేసీఆర్ ఆ సీతారాముల సాక్షిగా భద్రాచలం అభివృద్ధికి 100 కోట్లు ఇస్తానని చెప్పి దేవుని సైతం మోసం చేశాడని ఎద్దేవా చేశారు. గత సంవత్సరం వచ్చిన వరదలకు హైదరాబాద్ ప్రగతి భవన్ నుండి బస్సు యాత్రలో మంది మార్బలాన్ని వేసుకొని వచ్చి భద్రాచలాన్ని పరిశీలించి గోదావరి నదికి ఇరువైపులా కరకట్టను ఏర్పాటు చేస్తామని చెప్పి ముంపు ప్రాంతంలో ఉన్న ప్రజలకు డబల్ బెడ్ రూమ్ ఇల్లు, వరదల్లో నష్టపోయిన వారికి ఆర్థికంగా నష్టపోయిన ప్రజలకు సహాయం చేస్తానని చెప్పి మోసం చేశాడని విమర్శించారు. 27 రోజులుగా గ్రామపంచాయతీ కార్మికులు నిరవధిక సమ్మె చేస్తుంటే పట్టించుకునే నాధుడు లేడన్నారు. రెండు సంవత్సరాల క్రితం ఆర్టీసీ కార్మికులు సమ్మె చేస్తే వారిని పోలీసులతో అధికారులతో వేధింపుల గురిచేసి నేడు ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగుల గుర్తిస్తున్నామని చెప్పడం మూడు నెలల్లో జరిగే ఎన్నికల్లో భాగమేనన్నారు. ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులకు గుర్తించడం సంతోషకరమైన విషయం అని ఎన్నికల వంతు వరకు ఈ తంతును నడుపుతూ తర్వాత ఆర్టీసీ కార్మికులను మోసం చేసే అవకాశం ఉందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ వస్తేనే రామరాజ్యం వస్తుందన్నారు. తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియా గాంధీ రుణం తీర్చాలని ప్రజలను కోరారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత వచ్చిన రాష్ట్రంలో ఎమ్మెల్యే, ఎంపీలు కబ్జా చేసిన భూములను ప్రజలకు పంచుతామన్నారు. ఇల్లందు టికెట్ ఎవరికీ ఇచ్చిన కొత్త పాత కార్యకర్తలు అందరూ కలిసి మెలిసి ఇల్లందు కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలని కోరారు. ఇల్లందు నియోజకవర్గంలో 30 వేల నుండి 40 వేల వరకు కాంగ్రెస్ పార్టీకి మెజారిటీ వస్తుందన్నారు.

### – దమ్మున్న నాయకుడు శీనన్నలి : భద్రాచలం ఎమ్మెల్యే , భద్రాద్రి కొత్తగూడెం డీసీసీ అధ్యక్షుడు పోదెం వీరయ్య

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో దమ్మున్న నాయకుడు శీనన్న అని భద్రాచలం ఎమ్మెల్యే పోదెం వీరయ్య అన్నారు. పొంగులేటి శ్రీనివాస రెడ్డి కాంగ్రెస్ పార్టీలోకి రావడం ఆనందదాయకమని ఆయన రాష్ట్రంలో ఎంతో జనాదరణ కలిగిన వ్యక్తి అని కొనియాడారు. అందరం కలిసి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చి తల్లి సోనియాగాంధీ కి కానుక ఇవ్వాలన్నారు. ఇల్లందులో ఉన్న కొత్త పాత క్యాడర్ అంత కలిసి ఇల్లందు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని గెలిపించినందుకు కృషి చేయాలి అన్నారు. తమ కుటుంబం కాంగ్రెస్ పార్టీలోనే పుట్టిందని పార్టీ మారే ప్రసక్తే లేదని పార్టీ కోసమే చివరి వరకు పనిచేస్తానని అన్నారు. కుటుంబ పాలనతో భూములు, ప్రాజెక్టులలో కమిషన్లతో కేసీఆర్ కుటుంబం తెలంగాణను దోచుకుంటున్నారన్నారు. పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రచార కమిటీ కో ఛైర్మన్ గా ఎన్నికైన తర్వాత ఇల్లందు రావడంతో బొజ్జాయిగూడెం సమ్మక్క సారక్క గద్దెల నుండి భారీ బైక్ ర్యాలీతో స్వాగతం పలికారు. ఆమ్ బజార్ మీదుగా జడ్పీ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం జడ్పీ ఛైర్మన్ కోరం కనకయ్య తో కలిసి పొంగులేటి, పోదెం వీరయ్య కాంగ్రెస్ క్యాంపు కార్యాలయం ప్రారంభించారు. అనంతరం పొంగులేటి శ్రీనివాస రెడ్డి, పోదెం వీరయ్య సమక్షంలో టేకులపల్లి, ఇల్లందు , బయ్యారం మండలాలకు చెందిన 24 మంది సర్పంచులు, 15 మంది ఎంపీటీసీలు,



ఆరుగురు ఉప సర్పంచులు, పదిమంది వార్డు మెంబర్లు, ఒక కౌన్సిలర్, మాజీ కౌన్సిలర్ ,మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ వార్డ్ మెంబర్లు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో తుళ్లూరి బ్రహ్మయ్య, చీమల వెంకటేశ్వర్లు, దల్ సింగ్ నాయక్, రామచంద్రనాయక్ భానోత్ విజయ భాయి, విజయలక్ష్మి, నాగ సీతారాములు, లింగాల జగన్నాథం, కౌన్సిలర్లు, సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డ్ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

# పెనుబల్లిలో కాంగ్రెస్ షాక్

**బీఆర్ఎస్ లో చేరిన పది కుటుంబాలు**

**బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య**

(పెనుబల్లి/సత్తుపల్లి-విజయం న్యూస్)

పెనుబల్లి మండలంలో కాంగ్రెస్ పార్టీకి కొందరు నాయకులు షాక్ ఇచ్చారు. పెనుబల్లి మండలం రామచంద్రరావు బంజర్ గ్రామానికి చెందిన 10 కుటుంబాలు కాంగ్రెస్ కార్యకర్తలు బి.ఆర్.యస్ పార్టీలో చేరగా వారికి సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోని ఆహ్వానించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలకు ఆకర్షితులై సండ్ర వెంకట వీరయ్య తో అభివృద్ధి సాధ్యమని వారు గ్రహించి సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య సమక్షంలో పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల బి.ఆర్.యస్ పార్టీ అధ్యక్షులు కనగాల వెంకటరావు, ఎంపీపీ లక్కినేని అలేఖ్య వినీల్, దేవాలయ ఛైర్మన్ పసుమర్తి వెంకటేశ్వరరావు, కనగాల సురేష్, మందడపు అశోక్, చెక్కిలాల లక్ష్మణరావు, వంగ నిరంజన్ గౌడ్, భూక్యా ప్రసాద్, కోట ప్రభాకర్, కోట ప్రసాద్, మరీదు చంద్రశేఖర్ , గ్రామ



శాఖ అధ్యక్షులు మరకలా చంటి, యలమర్తి శ్రీనివాసరావు, యలమర్తి రాంబాబు, కోమటి వెంకటేశ్వరరావు, తడికమళ్ళ జయరావు, మారకాల వెంకటేశ్వరరావు, పరిగడపు రాములు, మారకాల రాంబాబు, సింగిసలా కృష్ణ, కొలికపోగు వెంకటేశ్వరరావు, తుంగ వెంకటేశ్వరరావు తదితరులున్నారు.




# దానవాయిగూడెం గురుకుల పాఠశాలను సందర్శించిన రాయల

**బురదమయంగా ఉన్న పాఠశాలను చూసి చలించిన నాగేశ్వరరావు**

(ఖమ్మం రూరల్-విజయం న్యూస్)

పాలేరు నియోజకవర్గంలో రూరల్ మండలంలో మంగళవారం టీపీసీసీ సభ్యుల రాయల నాగేశ్వరరావు పర్యటించారు. దానవాయిగూడెంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో ఆయన మాట్లాడారు.. అనంతరం దానవాయిగూడెంలోని గురుకుల పాఠశాలను నాగేశ్వరరావు సందర్శించారు. పాఠశాలలోని విద్యార్థినిలతో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా పాఠశాలలోని పలు సమస్యలను విద్యార్థినిలు ఆయన దృష్టికి తీసుకొచ్చారు .భారీ వర్షాలకు పాఠశాల మొత్తం బురదమయంగా మారడంతో అది చూసి రాయల పాఠశాలలో బురద లేకుండా మట్టి తోలిస్తానని విద్యార్థినిలకు,వారి తల్లిదండ్రులకు తెలిపారు. విద్యార్థులకు అందించే ఆహారాన్ని రుచి చూసారు.ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించడం తో పాటు మెనూ ప్రకారం ఆహారాన్ని అందించాలని రాయల నాగేశ్వరరావు అన్నారు...